ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం

నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి



క్యూఆర్ కోడ్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వేమారెడ్డి, నాయకులు

మంగళగిరి టౌన్: ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తుందని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని 1,23వ వార్డుల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేశారని తాడేపల్లి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, పార్టీ చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తుచేశారు. అనంతరం నాయకులతో కలసి క్యూఆర్ కోడ్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిటీల నియామకంలో మంగళగిరి ముందంజ

రాష్ట్రంలోనే అన్ని కమిటీలను పూర్తి చేసుకుని ముందంజలో ఉన్న ఏకైక నియోజకవర్గం మంగళగిరి అని పార్టీ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని యర్రబాలెంలో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. డీవీఆర్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మంగళగిరి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు నాళి వెంకటకృష్ణ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాము, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్, మండల ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మండల కార్యదర్శి దామర్ల ఇందిర, మండల కార్యవర్గ సభ్యులు ఆకుల శంకర్, మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ షఫీ, డాక్టర్ విభాగ అధ్యక్షులు మేరుగ నాగేశ్వరరావు, యర్రబాలెం గ్రామ-1 కమిటీ అధ్యక్షులు లేళ్ల శివ, గ్రామ-2 కమిటీ అధ్యక్షులు షేక్ బడేమియా పాల్గొన్నారు.

216వ రోజుకు చేరిన దీక్షలు

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు సోమవారంతో 216వ రోజుకు చేరాయి. శిబిరాన్ని యూనియన్ నాయకుల కూరపాటి స్టీవెన్ సందర్శించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. దీక్షల్లో నాయకులు సూర్యప్రకాశరావు, సుబ్బారావు, అంకయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, కార్మికులు ఇమాంబీ, శారద, రమణమ్మ, సువర్ణకుమారి, అన్నమ్మ పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

ఫిరంగిపురం: మండలంలోని మునగపాడులో సోమవారం 100 గొర్రెలు,150 మేకలకు నట్టల నివారణ మందు వేసినట్లు నుదురుపాడు పశు వైద్యాధికారి పీర్ అహ్మద్ చెప్పారు. దీనివల్ల జీవాల్లో క్రిములు నశించి వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై పోరాటాలకు అంకితం కావాలి

తాడేపల్లి రూరల్: ప్రజల సమస్యలపై సీపీఐ శ్రేణులు పోరాటాలకు అంకితం కావాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో సోమవారం సీపీఐ ప్రకాష్‌నగర్ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ సీపీఐ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో దున్నేవాడికే భూమి, పేదలకు నివేశ స్థలాలు ఇవ్వాలని పోరాటం చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు శివ, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హనుమంతరావు, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, నాయకులు కంచర్ల కాశయ్య, తుడిమెల్ల వెంకటయ్య, బాషా పాల్గొన్నారు.

నేడు మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

ఫిరంగిపురం: పేదల పెన్నిధి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం ఫిరంగిపురంలో నిర్వహించే కార్యక్రమాలకు నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు(డైమండ్‌బాబు) హాజరవుతున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. సొలస బస్టాండు సెంటర్‌లోని డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేకును కట్ చేస్తారని తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

తాడికొండలో...

వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు తాడికొండ మండలం లాం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం చీరల పంపిణీ జరగనుంది. ఆ తర్వాత తాడికొండ, తుళ్లూరు, రాయపూడి గ్రామాల్లో పలుచోట్ల జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాయపూడిలో అన్నదానం జరుగుతుంది.

మంగళగిరి టౌన్‌లో..

వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళగిరి బైపాస్ రోడ్డులో గల నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు హాజరుకానున్నారని తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం

నూతక్కి గ్రామంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఉత్తేజ్ రెడ్డి తెలిపారు.

దుగ్గిరాలలో..

మండలంలోని రైలుపేటలో గల వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు, సాయంత్ర 4 గంటలకు కంఠంరాజుకొండూరులో గల విగ్రహం వద్ద కేక్ కటింగ్‌లు చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు టి.శివ గోపయ్య తెలిపారు. ముఖ్య అతిథిగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వ ప్రకటనతో రైతుల్లో గందరగోళం

రెండో విడత పూలింగ్ గ్రామాల్లో పర్యటించిన సీపీఎం బృందం

తాడికొండ: రాజధాని కోసం రెండో విడత ప్రభుత్వ పూలింగ్ ప్రకటనతో రైతాంగం గందరగోళంలో పడిందని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం .రవి అన్నారు. పెదపరిమి, వడ్లమాను, హరిశ్చంద్రపురం గ్రామాల్లో సీపీఎం బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడత భూ సమీకరణలో భాగంగా రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లు అభివృద్ధి చేసిన అనంతరం రెండో దశ భూ ససమీకరణ గురించి ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. పది సంవత్సరాలకు పైగా గడిచినా రాజధాని ప్రాంతంలో కొందరు రైతుల ప్లాట్లు ఎక్కడున్నాయో అర్థంకాని అయోమయ పరిస్థితి నెలకొందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్, పేరం బాబూరావు, కుంభా ఆంజనేయులు, షేక్ జాని, దాసరి గణేష్, ఎం. అంకమ్మరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాం పంపిణీ చేస్తున్న కృష్ణారావు

తాడికొండ: తుళ్లూరు మండలం మందడం జెడ్పీ హైస్కూలులో సోమవారం 60 మంది ఇంటర్ విద్యార్థులకు రూ.25 వేల విలువైన యూనిఫాంను ఎంకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, మాడ్యులేటర్ ముప్పవరపు కృష్ణారావు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ అనంతరం విద్యార్థులు తీసుకునే కోర్సులు ఆధారంగా వారి భవిష్యత్తుకు పునాదులు ఏర్పడతాయని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు బోధన, విద్యార్థులకు అభ్యసన అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ప్రణాళికాబద్ధంగా చదవకపోతే భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యలను విద్యార్థులకు వివరించారు.

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నూతన కార్యవర్గం

తాడేపల్లి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లిలో నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులుగా శెట్టి రామకృష్ణ, కార్యదర్శిగా జెట్టి శ్రావణి, కోశాధికారిగా కావూరు నగేష్, వైస్ ప్రెసిడెంట్‌గా సుకుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా కేశవరావు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా బొంతు అప్పిరెడ్డి, మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా డాక్టర్ అమరేంద్ర, ఫౌండేషన్ చైర్మన్‌గా గోపు నాగ రాజేష్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా శంకర్‌శెట్టి రమేష్, యూత్ సర్వీస్ కళ్లం రాజశేఖరరెడ్డి, గ్రీటింగ్స్ చైర్ పర్సన్‌గా డాక్టర్ స్వాతి, సార్జెంట్‌గా చంద్రశేఖరరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ క్లబ్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేసి పూర్వ అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు ముందుకు తీసుకువెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ పూర్ణచంద్రరావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సభ్యులు జంగాల వెంకటేశ చంద్ర, ఓబులారెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, పరుచూరి కిరణ్‌కుమార్, జొన్నా రాజేష్, సభ్యులు పాల్గొన్నారు.

అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

తాడేపల్లి రూరల్: దేశవ్యాప్తంగా ఈనెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ అఖిల పక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో తాడేపల్లి పట్టణంలోని అన్ని రంగాల సంస్థల కార్మికులు పాల్గొనాలని నేతలు కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుల వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, విజయబాబు, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శన సామేలు, వైఎస్సార్‌టీయూ నాయకులు శ్రీనివాసరావు, ఏసీసీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, వేముల వెంకటేశ్వరరావు, శివ పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు తాడేపల్లిలోని ప్రాతూరు, చిర్రావూరు, వడ్డేశ్వరం, కొలనుకొండ సచివాలయాల అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పల్లెకృష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివనాగేశ్వరరావు, నాయకులు చొక్కా మరియదాసు, బండ్ల హనుమంతరావు, రవికుమార్, మారయ్య పాల్గొన్నారు.

రాజధానిలో మైకు ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

తాడికొండ: తుళ్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మైకు ప్రచారాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో అనౌన్స్‌మెంట్లు, మైకు ప్రచారాలను అనుమతులు లేకుండా పలువురు నిర్వహిస్తున్నారని, పోలీసులకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతులు ఇస్తామని చెప్పారు.

స్మార్ట్ మీటర్లతో సామాన్యులపై పెనుభారం

మంగళగిరి టౌన్: విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల వినియోగదారులపై వేలాది రూపాయల భారం పడుతుందని సీపీఎం నేతలు తెలిపారు. స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరిలోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టాలని ఎన్నికలకు ముందు చెప్పిన నారా లోకేష్ నేడు అదే పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు భాగ్యరాజు, జవహర్‌లాల్, రాఘవులు, బాలాజీ, నిడమర్రు టిడ్కో గృహ సముదాయ విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.